క్లుప్తంగా

ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలి



ఫ్లాగ్ మార్చ్ చేస్తున్న సీఆర్‌పీఎఫ్ బలగాలు, పోలీసులు

పెద్దశంకరంపేట(మెదక్): ఎన్నికలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కల్పించొద్దని అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి అన్నారు. మంగళవారం పెద్దశంకరంపేట, బూర్గుపల్లి తదితర గ్రామాల్లో కేంద్ర సీఆర్‌పీఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించారు. గ్రామ పురవీధుల గుండా ర్యాలీ చేపట్టి, ప్రజలకు ఎన్నికల నిర్వాహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

నగదు పట్టివేత

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని కోళాపల్లి పాత టోల్‌గేట్ పోలీస్ చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. ఈ సోదాల్లో ఎలాంటి అనుమతి లేకుండా తీసుకెళ్తున్న రూ.2 లక్షల నగదు పట్టుకున్నారు. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా లోహాకు చెందిన షేక్ సమీర్ కారులో ఈ డబ్బులను తీసుకెళ్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు మంగళవారం ఎస్‌ఐ తెలిపారు.

రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలి



కొల్చారం(నర్సాపూర్): రంగంపేటలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేటలోని బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలో మహాజన్ సంపర్క్ అభియాన్ నిర్వహించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఎంపీ అభ్యర్థిగా రఘునందన్‌రావును గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు గిరి, పోచెందర్, గంగరాజ్, కార్యకర్తలు సాయి రవితేజ, ఆంజనేయులు, గణేశ్, దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్రంగా వివరాలు అందించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ నాగేశ్వర్‌గుప్తా

శివ్వంపేట(నర్సాపూర్): ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనుల వివరాలు సామాజిక తనిఖీ కో ఆర్డినేటర్లకు సమగ్రంగా అందించాలని ఎంపీడీఓ నాగేశ్వర్‌గుప్తా, ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఏపీఓ అనీల్‌కుమార్ అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఈజీఎస్ పనుల సోషల్ ఆడిట్‌కు సంబంధించి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 14వ విడత సామాజిక తనిఖీలో భాగంగా ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు గ్రామాల్లో చేపట్టిన ఈజీఎస్ పనులను పరిశీలిస్తామని చెప్పారు. సంవత్సర కాలంలో రూ.6 కోట్ల75 లక్షల పనులు నిర్వహించగా.. ఇందులో 6 కోట్ల 47 లక్షలు కూలీల వేతనాలు కాగా 27 లక్షలతో మెటీరియల్ పనులు చేశామన్నారు. బుధవారం నుంచి శనివారం వరకు గ్రామాల్లో సామాజిక తనిఖీ కో ఆర్డినేటర్లు చేసిన పనుల వివరాలు సేకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, సాంకేతిక సహాయకులు ఉన్నారు.

ఆధునిక వ్యవసాయంపై అవగాహన

రామాయంపేట(మెదక్): పట్టణంలోని రైతు వేదికలో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆధునిక వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. నేలలో సేంద్రియ కర్బనం పెంపొందించే విధానాన్ని ప్రముఖ శాస్త్రవేత్త ఉమారెడ్డి వివరించారు. వరి పంట కోత అనంతరం వరి కొయ్యలను కాల్చివేయకుండా భూమిలో కలియదున్నాలని శాస్త్రవేత్తలు వివరించారు. ఈ సందర్భంగా రామాయంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు వసంత సుగుణ మాట్లాడుతూ.. రైతులకు నూతన వ్యవసాయ విధానంపై ప్రతీ జిల్లాలోని ఎంపికచేసిన మూడు రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ద్వారా రైతులను చైతన్యపరుస్తున్నామన్నారు. పలువురు రైతులు తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు రాజ్‌నారాయణ, సతీశ్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన



పెద్దశంకరంపేట(మెదక్): అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

పెద్దశంకరంపేట(మెదక్): జాతీయ అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో మంగళవారం ఫైర్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ శ్రీశైలం ఆధ్వర్యంలో ప్రజలకు అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇళ్ల వద్ద సిలిండర్‌ల వాడకంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. మంటలు సంభవిస్తే వెంటనే ఫైర్‌స్టేషన్ సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. అగ్నిప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో ఫైర్‌స్టేషన్ సిబ్బంది రాజావెంకట్‌రెడ్డి, రమేశ్, రాజశేఖర్, సాయికిరణ్, గోపాల్, రాజేందర్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నామని ఫైర్ స్టేషన్ ఆఫీసర్ అమర్‌నాథ్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. పట్టణంలోని మారుతినగర్ కాలనీవాసులకు ప్రమాదాలపై వాటి నివారణపై అవగాహన కల్పించారు. వేసవిలో అగ్నిప్రమాదాలు ఎక్కువగా సంభవించే అవకాశాలు ఉంటాయని అందరు జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. వంట గ్యాస్ సిలిండర్‌లో మంటలు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాస్, స్వామి, వెంకటేశం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



రామాయంపేటలో ..



నర్సాపూర్‌లో..

రామాయంపేట(మెదక్): అగ్ని ప్రమాదాలు సంభవిస్తే, ఇళ్లు, అపార్ట్‌మెంట్లలో గ్యాస్ లీకైతే తీసుకోవాల్సిన జాగ్రత్తల విషయమై ఫైర్ స్టేషన్ వారు మంగళవారం అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా వారు పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి స్వామిరెడ్డి, ఇతర సిబ్బంది చంద్రాగౌడ్, నవీన్‌గౌడ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

కల్యాణోత్సవానికి ఆలయాలు ముస్తాబు



సీతారామ ఆలయంలో ఏర్పాట్లు



అభయ సీతారామాలయం

నర్సాపూర్: మండలంలోని సీతారాంపూర్ గ్రామంలోని సీతారామ చంద్రస్వామి ఆలయం ఈనెల 17 నుంచి జరిగే ఉత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 17 నుంచి 19 వరకు ఆలయంలో పలు ఉత్సవాలు నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్త గౌడిచర్ల హరికృష్ణ శర్మ తెలిపారు. 17న శ్రీ రామచంద్రస్వామి కల్యాణోత్సవం ఉంటుందని చెప్పారు. 18న శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారికి అభిషేకం, సామూహిక సత్యనారాయణ వ్రతాలు, బండ్ల ఊరేగింపు ఉంటాయని అన్నారు. కాగా ఈనెల 19న శ్రీ చండీ సప్తశతి మహాయాగం తదితర పూజలు ఉంటాయని, ఉత్సవాలకు ఆలయాన్ని ముస్తాబు చేశామని చెప్పారు.

కౌడిపల్లిలో..

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలోని అభయ సీతారామాలయం 31వ వార్షికోత్సవాలతో పాటు సీతారామా కల్యాణ మహోత్సవానికి రామాలయం ముస్తాబైంది. ఈనెల 17 నుంచి 21 వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు ఫణీంద్రశర్మ, శ్రీరామ భజన మండలి సభ్యులు తెలిపారు. వార్షికోత్సవాల్లో భాగంగా ఈనెల 17న సీతారామా కల్యాణం, 18న కుంకుమార్చనలు, సత్యనారాయణస్వామి వ్రతాలు, 19న బండ్ల ఊరేగింపు, పల్లకీ సేవ, 20న పాచిబండ్ల ఊరేగింపు, 21న ఆంజనేయస్వామికి చందన అలంకరణ, శ్రీరామ పట్టాభిషేకం తదితర పూజలు ఉంటాయని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

జై శ్రీరామ్..



రావిఆకుపై శ్రీరాముడి చిత్రం

మనోహరాబాద్(తూప్రాన్): శ్రీరామనవమిని పురస్కరించుకొని మనోహరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఉపాధ్యాయుడు బ్రహ్మచారి రావిఆకుపై రామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీముని రూపాన్ని చిత్రీకరించారు.

సిగ్నల్స్ పనిచేయక అవస్థలు



నర్సాపూర్ చౌరస్తాలో ఇష్టానుసారంగా వెళ్తున్న వాహనదారులు

నర్సాపూర్: పట్టణంలోని ప్రధాన కూడలిలో ఉన్న సిగ్నల్స్ పని చేయక వాహనదారులు తమ ఇష్టానుసారంగా వెళ్తున్నారు. సిగ్నల్స్ గత వారం రోజులుగా పని చేయడం లేదు. సిగ్నల్స్ పని చేయనందున చౌరస్తా మీదుగా వెళ్లే వాహనదారులు ఎవరికి వారు తమ ఇష్టానుసారంగా వెళ్లడంతో చౌరస్తాలో పలువురు వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఎస్‌ఐ పుష్పరాజ్‌ను వివరణ కోరగా.. సిగ్నల్స్‌కు మరమ్మతులు చేయించాలనే విషయం మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకుపోయానని, త్వరలో మరమ్మతులు చేయిస్తామని చెప్పారు.

వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి



కౌడిపల్లి పీహెచ్‌సీ వద్ద అవగాహన కల్పిస్తున్న వైద్యులు

కౌడిపల్లి(నర్సాపూర్): వడదెబ్బ నుంచి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ ఫెర్నాజ్ తెలిపారు. మంగళవారం పీహెచ్‌సీ వద్ద వడదెబ్బ నివారణ జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధ్యాహ్నం సమయంలో ఎండలో తిరగవద్దని చెప్పారు. వడదెబ్బ సోకితే ఆస్పత్రిలో చికిత్స తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది మార్త, రమేశ్, శ్రీధర్‌రెడ్డి, మజీదబేగం పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి



తిమ్మాపూర్‌లో వరిధాన్యంలో తేమశాతాన్ని పరిశీలిస్తున్న ఏఓ స్వప్న

కౌడిపల్లి(నర్సాపూర్): కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని ఏఓ స్వప్న అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మాపూర్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వడ్లలో తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యంలో మట్టి పెడ్డలు, పొల్లు, చెత్త లేకుండా నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని సూచించారు. అనంతరం కౌడిపల్లిలో డీసీఎంఎస్ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసి స్టాక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజశేఖర్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.



కౌడిపల్లి డీసీఎంఎస్ ఎరువుల దుకాణంలో రికార్డులు తనిఖీ చేస్తున్న ఏఓ

వైభవంగా పెద్దమ్మకు బోనాలు

అల్లాదుర్గం(మెదక్): మండలంలోని రాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న పెద్దమ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో భాగంగా మంగళవారం బోనాలు తీశారు. శివసత్తుల నృత్యాల మధ్య గ్రామంలో భారీగా బోనాలు ఊరేగించారు.

రాంపూర్ గ్రామంలో ప్రతిష్ఠించిన పెద్దమ్మ తల్లిని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కూతురు త్రిషదామోదర్ మంగళవారం దర్శించుకున్నారు. ఆమె వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శేషారెడ్డి, నాయకులు బల్‌రాం, సురేశ్, లక్ష్మయ్య, వెంకటేశం, సంజీవ్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగడ్డలో..

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని ఎర్రగడ్డ గ్రామంలో కొలువైన రేణుకా ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవాలు రెండు రోజులుగా ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలు గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు ఊరేగించారు. బోనాల్లో పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూలకాలతో సందడిగా కొనసాగింది.

సంక్షిప్త వార్తలు

◆ గన్ని బ్యాగులకు నిప్పు

నిజాంపేట(మెదక్): మండలంలోని రాంపూర్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గన్ని బ్యాగులకు నిప్పు పెట్టారు. రామాయంపేట పీఏసీఎస్‌కు చెందిన సూమారు 3000 సంచులు మంటలో కాలిపోయినట్లు రామాయంపేట పీఏసీఎస్ సీఈఓ నర్సింలు తెలిపారు. ఇందుకు గాను 2.50,000 వరకు నష్టం వాటిల్లినట్లు, రాంపూర్ కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీస్‌లు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

◆మందకృష్ణపై సీఎం వ్యాఖ్యలు అర్థరహితం

వెల్దుర్తి(తూప్రాన్): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తున్నట్లు ఆ సంఘం జాతీయ నాయకుడు మాసాయిపేట యాదగిరిమాదిగ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చెట్లపల్లి యాదగిరి, మాదిగ జర్నలిస్టుల ఫోరం సీనియర్ నాయకులు శ్రీనివాస్, పరశురాములు, పుష్ప, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

◆ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తరలిన కార్యకర్తలు

నర్సాపూర్: ఆందోల్ నియోజకవర్గం సుల్తాన్‌పూర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ బహిరంగ సభకు వెళ్లేందుకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి పార్టీ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఆమె వెంట లేబర్ బోర్డు మాజీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, పార్టీ నాయకులు చంద్రాగౌడ్, అశోక్‌గౌడ్, గోపి, శేఖర్, నయిమోద్దీన్, సత్యంగౌడ్ తదితరులు ఉన్నారు.

◆ చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

టేక్మాల్(మెదక్): చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ మురళి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని శాబాద్‌తండా పంచాయతీకి చెందిన విస్లావత్ సంతోష్ అప్పుల బాధతో బుధవారం పురుగుల మందు తాగాడు. దీంతో అతన్ని గమనించిన భార్య అతడిని మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

◆ నీలం మధును కలిసిన నాయకులు

చేగుంట(తూప్రాన్): మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధును మంగళవారం హైదరాబాద్‌లో కలిసినట్లు మండల అధ్యక్షుడు నవీన్ తెలిపారు. నీలం మధు గెలుపుకు ఎన్నికల్లో ప్రచారం కోసం చేపట్టాల్సిన చర్యలపై మాట్లాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాస్కర్, పకీర్ నాయక్, శ్రీనివాస్, మోహన్‌నాయక్, నీలం ట్రస్ట్ సభ్యులు ఉన్నారు.

నేడు పుత్ర కామేష్టి యాగం



ఆచార్య సత్యవీర్, సువిజ్ఞాన ఆశ్రమ వ్యవస్థాపకుడు

నర్సాపూర్: పట్టణంలోని సువిజ్ఞాన ఆశ్రమంలో ఈనెల 17న పుత్ర కామేష్టి యాగం నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ వ్యవస్థాపకుడు ఆచార్య సత్యవీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చైత్రమాసం, పుష్యమి నక్షత్రం, శ్రీరామనవమి అరుదైన కలయికలో పవిత్రమైన వేదమంత్రములతో శాస్త్రీయంగా తమ ఆశ్రమంలో పుత్ర కామేషి యాగం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గతంలో నిర్వహించిన పుత్ర కామెష్టి యాగంలో పాల్గొన్న పలువురు దంపతులకు సంతానం కలిగారని వివరించారు. యాగంలో పాల్గొన దలచిన దంపతులు ఇతర వివరాలకు 92488 28666, 79817 500006 నంబర్లలో తమను సంప్రదించాలని కోరారు.

రైతులకు ఇబ్బందులు రావొద్దు

ఆర్డీఓ జయచంద్రరెడ్డి



తూప్రాన్: మాట్లాడుతున్న సూచనలు చేస్తున్న ఆర్డీఓ జయచంద్రరెడ్డి

తూప్రాన్: ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని ఆర్డీఓ జయచంద్రరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో రెవెన్యూ, పీఏసీఎస్, ఐకేపీ, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తగిన ఏర్పాట్లు ముందస్తుగా చేసుకోవాలని సూచించారు. తూకం విషయంలో ట్రాన్స్‌పోర్ట్, సకాలంలో డేటా ఎంట్రీ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే రైతుల ఖాతాల్లో త్వరగా డబ్బుల జమ అయ్యేలా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ, పీఏసీఎస్, ఐకేపీ, డేటా ఎంట్రీ ఆపరేటర్ల తదితరులు పాల్గొన్నారు.

వీరేశలింగం సేవలు మరువలేం

శివ్వంపేట(నర్సాపూర్): కందుకూరి వీరేశలింగం పంతులు చేసిన సేవలు మరువలేమని హెచ్‌ఎం బాలచంద్రం అన్నారు. శివ్వంపేట ఉన్నత పాఠశాలలో వీరేశలింగం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ.. సమాజంలో విద్య అభివృద్ధి, మూఢనమ్మకాల నిర్మూళన, వితంతుల వివాహాలపై కృషి చేసిన వ్యక్తి వీరేశలింగం పంతులు అని అన్నారు.



వీరేశలింగం నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



చేగుంటలో కుక్కపిల్లను ఎత్తుకున్న కోతి

కుక్కపిల్ల ఆలనా.. పాలనా..

''మాకు అడ్డురాని జాతివైరం మీకెందుకు'' అని మనుషులకు పాఠం నేర్పించేలా వ్యవహరించింది ఓ కోతి. మండల పరిధిలోని మక్కరాజిపేట రోడ్డు అంగన్‌వాడీ కేంద్రం సమీపంలోని ప్రహరీపై ఓకోతి కుక్కపిల్లను ఎత్తుకొని లాలనగా హత్తుకుంది.

– చేగుంట(తూప్రాన్)

బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం



పెద్దశంకరంపేటలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు



చేగుంట(తూప్రాన్): బీజేపీ నాయకుల ప్రచారం

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్‌ను గెలిపించాలని బీజేపీ మండల అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శ్రావణ్, ఎర్ర శ్రీహరి, కృష్ణ, అనిల్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


చేగుంట(తూప్రాన్): మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావును గెలిపించాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుజాత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎస్సీ మోర్చా నాయకులు సాయి బాబా, నరేశ్, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): మండల కేంద్రంలో లాభార్థి సంపర్క్ అభియాన్‌లో భాగంగా మండల అధ్యక్షుడు నవీన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సిద్దిరాములు, ఉపాధ్యక్షుడు రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లుపేట రాజు, యువ మోర్చా అధ్యక్షులు పవన్, గిరిజన మోర్చా అధ్యక్షుడు సేనాపతి, టేక్మాల్ పట్టణ అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపుకు అందరు కృషి చేయాలి

మనోహరాబాద్(తూప్రాన్): మెదక్ పార్లమెంట్‌లో బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు గెలుపుకు అందరూ పాటు పడాలని బీజేపీ మండల అధ్యక్షుడు కమ్మరి నరేందర్‌చారి కార్యకర్తలకు సూచించారు. మంగళవారం మండలంలోని దండుపల్లి వద్ద ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మండల ఇన్‌చార్జి రమేశ్‌యాదవ్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అజయ్‌కుమార్, ఐలయ్య యాదవ్, శ్రీకాంత్, నరేశ్‌గౌడ్, మహేశ్, కృష్ణ, మల్లేశ్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు



కోదండరామస్వామి ఆలయం



విద్యుత్ కాంతుల్లో కోదండ రామాలయం

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన పురాతన కోదండరామస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. అందులో భాగంగా వారం రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలకు ఏర్పాటు పూర్తి చేసినట్లు వేద పండితుడు శాస్త్రుల వామనశర్మ తెలిపారు. బుధవారం కోదండరామస్వామికి పుణ్యావచనం, అంకురార్పణతో పాటు సీతారామకల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 19న సూర్య వాహనం, 20న చంద్ర వాహనం, 21న హనుమంత వాహనం , 22న హంస వాహనంతో పల్లకిసేవ కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. 23న చివరిరోజు గురుడసేవ కనుల పండువగా నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేశారు.

శ్రీరామనవమికి ముస్తాబైన కోదండ రామాలయం

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని కోదండ రామాలయం నేడు జరుగనున్న శ్రీరామ నవమి ఉత్సవాలకు ముస్తాబైంది. ఆలయ 47వ వార్షికోత్సవాలు కూడా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు.



ఆలయంలో కొలువైన సీతారాములు